## దొడ్డి కొమరయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ

# పోరాటానికి అంకురార్పణ

- కొమరయ్య పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం
- అమరుల ప్రాణ త్యాగమే విముక్తి పోరాటాలకు ప్రేరణ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఇకె.సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతి




**శామ్, జూలై04(కెరటం ప్రతినిధి)**

భూస్వామ్య దోపిడి వ్యవస్థకు, పెత్తందారీ ఏకస్వామ్య పోకడలకు వ్యతిరేకంగా దొడ్డి కొమరయ్య చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, అయన అమరత్వం విముక్తి పోరాటాలకు ప్రేరణగా నిలుస్తోందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతిని సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్ర పఠాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ మాట్లాడుతూ సామాన కుటుంబానికిచెందిన రెండు పదుల వయస్సు కూడా దాటని వయస్సులో నాటి నిజాం దురాగతాలకు, దొరల ఆరాచకాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో తెలంగాణ గడ్డపై ఒరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. కడవెండిలో రెవిన్యూ, పోలీసులతో ప్రజల నుంచి దాన్యానికి పన్ను విధించిన పరిస్థితిలో లెవీధాన్యాన్ని వసూలు చేయడాన్ని నిరసిస్తూ సాగిన వీరోచిత పోరాటంలో అగ్రభాగాన నిలిచి తుపాకీ తుటాలకు బలయ్యాడని, ఆయన మరణంతోనే తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిందని, దొడ్డి కొమరయ్య మరణంతోనే నిజాం నాటి తెలంగాన అంతటా నిరసనలు ప్రారంభమై సాయుధ పోరాటంగా మారిందని గుర్తు చేశారు. దొర, భూస్వామ్య, పటేల్ పట్వారీ వ్యవస్థలను కూల్చడానికి కొమరయ్య మరణం విప్లవ రూపాన్ని తీసుకువచ్చిందన్నారు. నాటి అమర నేతల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, నాయకులు విజయలక్ష్మి, షాహీన్, సిహెచ్ నాగయ్య, బాజాజు రవి, కారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




---

## పంచాయతీ కార్మికులను

# ప్రభుత్వం గుర్తించాలి

- కనీస వేతనం రూ.26వేల ఒప్పందం జరిగే వరకు సమ్మెను కొనసాగిస్తాం
- కార్మిక సంఘాల జేఏసి నాయకులు
- ఏఐటియుసి కార్యాలయంలో సమ్మె వాల్ పోస్టర్ విడుదల



**శామ్, జూలై04(కెరటం ప్రతినిధి)**

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు రూ.26వేలు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని, ఈ సమ్మెకు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సహకరించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్స్ జేఏసి నాయకులు కోరారు. ఈ నెల 6 నుంచి జరపతలపెట్టిన నిరవధిక సమ్మె ప్రచార వాల్ పోస్టర్లను స్థానిక ఏఐటియుసి కార్యాలయం శేషగిరిభవన్లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం ఊడిగం చేయించుకుంటోందని, అరకొర వేతనాలు చెల్లింస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని పలుమార్లు ఆందోళనలు నిర్వహించి నప్పటికి ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. కార్మికులకు పనిభద్రత, జీవత భద్రత లేకుండా పోయిందని, వెట్టిచాకిరి చేస్తున్నా తగిన ఫలితం దక్కడం లేదన్నారు. కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.10లక్షల ప్రమాద భీమా, పెన్షన్, పిఎఫ్, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలు కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చట్టప్రకారం సమ్మెనోటీసు జారీ చేసి నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నామన్నారు. ప్రభుత్వం దిగిరాకుంటే సమ్మెను ప్రజా ఉద్యమంగా మలుస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు, ఇఫ్టూ, టిజిబికెయు జేఏసి సంఘాల నాయకులు వాసిరెడ్డి మురళి, ఏజె రమేష్, డి.ప్రసాద్, సలీం, మమ్మద్ యూసుఫ్, దుంపల అమర్నాథ్, రామచంద్రుని కిషోర్ బాబు, సరికొండ నాగేశ్వర్రావు, దుంపల సత్యనరాయణ, సలీమ్, జాడి సురేష్, గద్దల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు స్వయం ఉపాధి పొందాలి

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, జూలై04(కెరటం ప్రతినిధి)**

మహిళలు స్వయం ఉపాధి పొందాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు. తన సొంత ఖర్చుతో మహిళలకు కుట్టు మిషన్ ను అందజేసి రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, దాతలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సండ్రను కలిసిన జీఎం

**శామ్, జూలై04(కెరటం ప్రతినిధి)**

సత్తుపల్లి నియోజక వర్గ శాసనసభ సభ్యులు సండ్ర వెంకట వీరయ్యని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు మర్యాద పూర్వకముగా కలిశారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా పదవీ భాద్యతలు స్వీకరించిన సందర్భముగా ఎం.షాలెం రాజు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చంతో, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భముగా కొత్తగూడెం ఏరియాలోని జేవిఆర్ ఓసి, కిష్టారం ఓసి ద్వారా జరిగే బొగ్గు ఉత్పత్తి, ప్రాజెక్టు వివరాలను, విశేషాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజు, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏజిఎం పర్సనల్ పి. సామ్యూల్ సుధాకర్, జేవిఆర్ ఓసి పిఓ వెంకటా చారి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్య పాల్గొన్నారు.



## టూ టౌన్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన టిబిజికేఎస్ నాయకులు

**శామ్, జూలై04(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం టూ టౌన్ నందు సీఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ రమేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీబీజీకేస్ నాయకులు శాలువాతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ,రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, సకినాల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శి శనగరపు కుమార్, వెజ్జల శ్రీనివాస్, కొమరయ్య, వార్డ్ మెంబర్ శివ, చిన్ని, హరి, నర్సి, రహీం చంద్రశేఖర్,మురళి, నర్సి, తదితరులు పాల్గొన్నారు.